# నేస్తం

-డా. షహనాజ్ బతుల్

''తాతయ్యా! నీకో ఉత్తరం వచ్చింది'' అంటూ కావ్య నా చేతికో ఉత్తరం ఇచ్చి వెళ్లింది.

'ఈ వయసులో నాకు ఉత్తరం రాసేవారు ఎవరబ్బా?' అనుకుంటూ కళ్లజోడు పెట్టుకుని దస్తూరి చూశాను. చూసినట్లుగా లేదు. చదవడం మొదలు పెట్టాను.

''ప్రియమైన రాఘవా!

నేను క్షేమం. నీవు కూడా క్షేమమని తలుస్తాను. అసలు నేను నీకు గుర్తున్నానా? ఎన్ని సంవత్సరాలైందిరా నిన్ను చూసి. ఒక వారపత్రికలో మన గ్రూప్ ఫోటో అచ్చయింది. క్రింద నీ అడ్రస్ ఉంది. చూడగానే నా కళ్లల్లో నీళ్లు వచ్చాయి. నువ్వు నా దగ్గరికి వచ్చినట్లుగా ఫీలయ్యాను.

మన విద్యార్థి దశ రోజులు గుర్తొచ్చాయి''.

''నిన్ను నిజంగా అభినందించాలిరా. ఎప్పటి ఫోటోరా అది. నలభై సంవత్సరాలక్రితం ఫోటో దాచగలిగావు. నీకు గుర్తుందా ఆ ఫోటో ఎప్పుడు దిగామో? ఎమ్ఎస్‌సి చదివేటప్పుడు విశాఖపట్నం నుండి మాధవధార పిక్నిక్‌కి వెళ్లాము. సింహాచలం కూడా వెళ్లాము.

సింహాచలంలో ఒక స్తంభం ఉంది. అది పట్టుకుని ఏదైనా మనసులో అనుకుంటే అది జరుగుతుంది అంటారు. నువ్వు దాన్ని పట్టుకుని నేను రిసెర్చ్ చేయాలి అనుకున్నావు (నాతో చెప్పావు కూడా) నేను అటువంటివి నమ్మను. కానీ ఒకళ్ల నమ్మకాలను విమర్శించను కాబట్టేనేను ఏమీ అనలేదు. నువ్వు రిసెర్చ్ చేయలేదు కాబట్టి అది ఒట్టి భ్రమ అని ఇప్పటికే తెలుసుకుని ఉంటావు.

రామకృష్ణ బీచ్‌కి ఎన్నిసార్లు వెళ్లి కబుర్లు చెప్పుకుంటూ కూర్చునేవాళ్లం. కొన్ని విషయాలలో మనం ఉత్తర దక్షిణ ధృవాలం. కానీ ఒకళ్ల అభిప్రాయాలను ఒకళ్లు మన్నించుకునేవాళ్లం. ఇద్దరం భావుకతగల వాళ్లం. ఇద్దరికీ సంగీతమంటే ప్రాణం.

నిన్ను ఎవరైనా ఏమన్నా అంటే సహించలేకపోయేవాడిని. నన్ను ఎవరైనా తిట్టినా, విమర్శించినా నీవు భరించలేకపోయేవాడివి. మన స్నేహం చనిపోయేవరకూ సాగాలని అనుకున్నాం. గుర్తుందా!

కానీ ఇద్దరి మధ్యా ఉత్తర ప్రత్యుత్తరాలు లేవు. ఎమ్ఎస్‌సి తరువాత నీవు బ్యాంక్ ఉద్యోగంలో చేరావు. నేను రీసెర్చ్ చేసి పిహెచ్‌డి పొంది లెక్చరర్‌గా చేరాను. ప్రొఫెసరుగా రిటైరయ్యాను.

నాకంటే నీ పెళ్లి ముందయింది. పిహెచ్‌డి అయ్యాక, ఉద్యోగంలో చేరాక నా పెళ్లి అయింది. ఆ తర్వాత ఇద్దరం సంసార గొడవల్లో పడిపోయాము.

నేను ఎక్కడ ఉన్నానో నీకు తెలియదు. నీవు ఎక్కడ ఉన్నావో నాకు తెలియదు.

కానీ రాఘవా! రెండు మనస్సుల మధ్య నిజమైన ప్రేమాభిమానాలుంటే ఏ కారణం చేతనైనా వాళ్లు విడిపోతే తప్పక కలుస్తారు అన్నది నా నమ్మకం. ఆ నమ్మకాన్ని నిజం చేస్తూ వారపత్రికలో మన గ్రూప్ ఫోటో చూసాను.

నా వివాహమైన పది సంవత్సరాలకు నా శ్రీమతి పోయింది. అప్పటికి నాకు ముగ్గురు పిల్లలు. ఒక కొడుక్కి నీ పేరు పెట్టుకున్నాను. ముగ్గురికీ తల్లీతండ్రీ నేనే అయ్యి పెంచాను.

పెద్ద కొడుకు సుధీర్ ఇంజనీరయ్యాడు. స్టేట్స్‌కి వెళ్లాడు. రెండో నంబర్ కూతురు శ్రావణి డాక్టర్ అయింది. మూడోవాడు రాఘవ. చూశావా వాడు నా దగ్గరే ఉన్నాడు. నువ్వు నావద్ద ఉన్నట్టే. ఎమ్ఎస్‌సి చదివి రిసెర్చ్ చేసాడు. లెక్చరర్‌గా చేస్తున్నాడు.

రాఘవకి ఇద్దరు పిల్లలు. వాళ్లిద్దరితోనే కాలక్షేపం చేస్తూ ఉంటాను. ఇవీ నా ఫ్యామిలీ విషయాలు.

రాఘవా! నిన్ను చూడాలని ఉంది. నేను హైదరాబాద్‌లో ఉన్నాను. క్రింద చిరునామా ఇస్తున్నాను. ఒకసారి హైదరాబాద్ రావా? ఈ ఉత్తరం అందిన వెంటనే ఉత్తరం వ్రాయి.

ఇట్లు
ఎప్పటికీ నీ స్నేహితుడు
సారధి''

నాకు ఆప్తమిత్రుడు, ప్రాణమిత్రుడు సారధి. అతనితోనే బాగా స్నేహం. ఇంకెవ్వరితోనూ మాట్లాడేవాడిని కాను.

రిటైరయిన తరువాత జీవితం చాలా భారమైంది. అందులో జీవిత భాగస్వామి కూడా మరణిస్తే ఆ జీవితం చాలా ఒంటరితనంగా అన్పిస్తుంది.

నాకెవ్వరూ లేరనుకున్న నాకు నేనున్నాను నేస్తం

ఉత్తరం చదువుతుంటే నా కళ్లల్లో నీళ్లు వచ్చాయి. నేను రిటైర్ అయ్యాక ఇంట్లో నా ఉనికిని పట్టించుకునే వాళ్లు లేరు. పనీపాటా లేదు. ఒంటరిగా ఫీలవుతున్నాను. రుక్మిణి బ్రతికుంటే నాకు తోడునీడగా వుండేది. కానీ ఆ దేవుడు ఆమెకి పుణ్యస్త్రీ చావు రాసిపెట్టి ఉంచాడు. అందుకే నేను ఉద్యోగంలో వున్నప్పుడే వెళ్లిపోయింది.

రిటైరయ్యాక నా కష్టాలు మొదలయ్యాయి. అందరికీ పెళ్లిళ్లు అయ్యాయి. అందరూ సెటిల్ అయ్యారు. ఎవరి సంసారాలు వారివి. కూతురేమో నేనూ నా భర్త, నా పిల్లలు సుఖంగా వుంటే చాలు అనుకుంటుంది. కొడుకేమో నా భార్య, నా పిల్లలు, అదే జీవితం అనుకుంటాడు. నేనొకడ్ని ఇంట్లో ఉన్నానని ఎవరూ ఆలోచించరు. అందుకే వార పత్రికకి గ్రూప్ ఫోటో పంపాలన్న ఆలోచన వచ్చింది. అందులోవున్న నా ఫ్రెండ్స్ ఎక్కడ ఉన్నా నా అడ్రస్‌కి ఉత్తరం వ్రాస్తారేమోనని ఆశతో పంపాను. దానికి సమాధానమే ఈ ఉత్తరం.

కళ్లజోడు తీసి కళ్లనీళ్లు తుడుచుకుంటున్నాను.

''తాతయ్యా! ఎందుకేడుస్తున్నావు?'' నా మనవడు అభిలాష్ అడిగాడు.

''కంట్లో నలక పడింది బాబూ'' అన్నాను. మళ్లీ చదవడం కొనసాగించాను.

సారధి కనిపించడేం? ఇంట్లో లేడా? ఊర్లో లేడా? అన్నీ సందేహాలు. స్నానం చేసాక నేనూ రాఘవ కలసి టిఫిన్ తిన్నాం. ఆ తర్వాత ఇద్దరం కలసి సారధి దగ్గరకు ఆసుపత్రికి వెళ్లాము. అంటే సారధి ఆసుపత్రిలో ఉన్నాడా? ఏమైంది? దేవుడా! నా సారధిని రక్షించు. దేవుడ్ని ప్రార్థించాను. సారధి మంచం మీద కోమాలో ఉన్నాడు.


అంటూ అభయమిచ్చింది ఈ ఉత్తరం.

నాకు కూడా ముగ్గురే పిల్లలు. కానీ నా పిల్లలు అంతగా ప్రయోజకులు కాలేదు.

నావద్ద ఒక కొడుకు కోడలు ఉన్నారు. ఇద్దరు మనవలు. కోడలు ఈసడింపు మాటలు భరిస్తూ రామాయణ, భారతాలు చదువుతూ మందిరాలకి వెళ్తూ కాలం గడుపుతున్నాను.

సారధికి జవాబు వ్రాసాను. సారధిని చూడాలని వుంది. కానీ కోడలు డబ్బిస్తుందో లేదో!

అకస్మాత్తుగా వెళ్లి ఆశ్చర్యచకితుడ్ని చేయాలి. ఎలాగైనా వెళ్లాలి అనుకున్నాను.



★★★

హైదరాబాద్‌లో ట్రైన్ దిగాను. సారధి మొదటి ఉత్తరం వచ్చి నెలరోజులైంది. ఇప్పుడు ఎలా ఉన్నాడో? నన్ను చూసి చాలా సంవత్సరాలైందిగా. ఇప్పుడు నన్ను గుర్తుపడతాడా?

ఆటోలో అడ్రస్ ప్రకారం వెళ్లాను.

ఒకబ్బాయి తలుపు తీసాడు. బహుశా కొడుకేమో!

''సారధి ఉన్నాడా?'' అడిగాను.

''మీరు రాఘవగారా?'' అడిగాడు. ఔనన్నాను.

నన్ను లోపలికి పిలిచి కూర్చోబెట్టాడు.

''ముందు స్నానం చేసి రండి. టిఫిన్ తిందురుగాని''

సారధి కనిపించడేం? ఇంట్లో లేడా? ఊర్లో లేడా? అన్నీ సందేహాలు.

స్నానం చేసాక నేనూ రాఘవ కలసి టిఫిన్ తిన్నాం. ఆ తర్వాత ఇద్దరం కలసి సారధి దగ్గరకు ఆసుపత్రికి వెళ్లాము. అంటే సారధి ఆసుపత్రిలో ఉన్నాడా? ఏమైంది? దేవుడా! నా సారధిని రక్షించు. దేవుడ్ని ప్రార్థించాను.

సారధి మంచం మీద కోమాలో ఉన్నాడు.

''సారధీ! నేనురా. నీ చిన్ననాటి స్నేహితుడిని. రాఘవను'' అన్నాను చెవి దగ్గరగా.

కళ్లు తెరచి చూసి కళ్లు మూసుకున్నాడు. అతని చేతుల్ని పట్టుకున్నాను.

కాలేజీ రోజులు గుర్తుకువచ్చాయి.

ఇంటర్మీడియెట్ నుండి ఎమ్ఎస్‌సి వరకు కలసి చదువుకున్నాం. ఎప్పుడూ ఒకళ్లకు సహాయం చేసేవాడు. కానీ తన గురించి ఆలోచించేవాడు కాదు. నిస్వార్థ జీవి.

ఇన్ని సంవత్సరాల తర్వాత ఈ స్థితిలో వున్న నిన్ను చూడడానికా ఇక్కడకు వచ్చింది?

నా చేతిలోవున్న అతని చెయ్యి నిర్జీవమై పడిపోయింది.

రాఘవ ''నాన్నా'' అంటూ ఏడుస్తున్నాడు. మనవలు తాతయ్యా అంటూ ఏడుస్తున్నారు.

నీ అంతిమయాత్ర చూడడానికా దేవుడు నన్నిక్కడికి పంపించాడు. నా మనసు మొద్దుబారిపోయింది. నా కళ్లల్లో నీళ్లు రావడంలేదు. రాఘవకి, అతని భార్యాపిల్లలకి ధైర్యం చెప్పాను. దగ్గరుండి అంత్యక్రియలు జరిపించాను.

అప్పుడు వచ్చాయి నా కళ్లల్లో నీళ్లు. దేవుడా! సారధి ఆత్మకు శాంతి ప్రసాదించు. దేవుడ్ని ప్రార్థించాను.

భారమైన హృదయంతో ట్రైన్ ఎక్కాను.

ఎటువంటి బంధమో మాది. ఏనాటి అనుబంధమో మరి. నా మనసు మూగగా రోదిస్తోంది.

★